తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి

శనివారం 11 జూలై 2026 | పేజీలు : 8

## సర్ ను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్ తేజస్ నందలాల్

**మునగాల, జూలై 10(జనంసాక్షి):** మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలో 82వ బూత్ ను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఇచ్చిన గడువులోపు ఎన్యూమరేషన్ ఫారంలు ఓటర్లకు అందించి వారికి పూర్తి అవగాహన కల్పించి, అర్హత ఉన్న ప్రతి ఓటును సకాలంలో ఆన్లైన్ చేయాలని బూత్ స్థాయి అధికారి శ్రీనివాస్, బూత్ స్థాయి అధికారి సుమన్ లకు సూచించారు. బరాఖత్ గూడెం గ్రామంలో నిర్వహిస్తున్న సర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. సర్ ను పకడ్బందీగా నిర్వహించాలని, ఓటరు వివరాలు జాగ్రత్తగా పూరించాలని తెలిపారు. తహసీల్దార్ వి. సరితను మండలంలో జరుగుతున్న సర్ కార్యక్రమం గురించి అడిగి తెలుసుకున్నారు. సర్ కార్యక్రమాన్ని మండలంలో పకడ్బందీగా నిర్వహించటానికి సిబ్బంది పూర్తి స్థాయిలో పనిచేస్తున్నారని, గడువు కంటే ముందే ఆన్లైన్ ప్రక్రియని పూర్తి చేస్తామని తెలియజేశారు. ఓటరులు, సామజిక కార్యకర్తలు, బి.ఎల్.ఓ, బి.ఎల్.ఏ లకు సంహరించి తమ ఓటు ఫారంను సకాలంలో నింపి ఇవ్వాలని తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యనారాయణ, ఎంపీడీఓ రమేష్ దీన్ దయాళ్, ఆర్.ఐ రామారావు, కార్యదర్శి పవన్, జిపివో గోపినాథ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పిల్లల ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్డేట్ లను వేగవంతం చేయాలి: కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి, కరస్పాండెంట్ జూలై 10 (జనం సాక్షి):**జిల్లాలో ఆధార్ నమోదు, ఆధార్ అప్డేషన్, బయోమెట్రిక్ అప్డేట్ ప్రక్రియలను వేగవంతం చేసి ప్రతి అర్హుడికి ఆధార్ సేవలు సకాలంలో అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించి, ఆధార్ సేవల పురోగతి, చిన్నారుల ఆధార్ నమోదు, విద్యార్థుల బయోమెట్రిక్ అప్డేట్ ఆధార్ వెరిఫికేషన్ పెండింగ్ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల పిల్లల ఆధార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని, ఆసుపత్రుల్లో వ్యాక్సినేషన్ సమయంలోనే ఆధార్ నమోదు జరిగేలా అవగాహన కల్పించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య శాఖ, పోస్టల్ శాఖల సమన్వయంతో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. 5 నుండి సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ అప్డేట్ ఉచితంగా అందుబాటులో ఉన్నందున ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అప్డేట్ ప్రక్రియను పూర్తి చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. 18 సంవత్సరాలు పైబడిన వారి ఆధార్ నమోదు వెరిఫికేషన్ పెండింగ్ కేసులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, జిల్లాలో ఉన్న ఆధార్ నమోదు కేంద్రాలు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా ప్రవేశ పరీక్షలు, ఇతర సేవల సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రజలు తమ ఆధార్ నమోదు, అప్డేట్ ప్రక్రియలను ముందుగానే పూర్తి చేసుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అక్షాంశ్ యాదవ్, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకా రెడ్డి, యూఐడీఏఐ హైదరాబాద్ ఆర్వో నరేష్ చంద్ర , ఈ- డిస్ట్రిక్ట్ మేనేజర్ సాయి కుమార్ , డీడబ్ల్యూఓ, డీఈఓ, ఎల్డీఎం, పోస్టల్ సూపరింటెండెంట్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



### నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని

# విజయవంతం చేయాలి

### అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**యాదాద్రి, కరస్పాండెంట్ జూలై 10 (జనంసాక్షి)**

ఈనెల 13న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. శుక్రవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అదనపు కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ, జిల్లాలోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల 1,43,614 మంది పిల్లలు, యువతకు అల్బెండజోల్ మాత్రలను అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జూలై 13న కార్యక్రమానికి హాజరు కాలేని వారికి జూలై 20న మాప్-అప్ డే నిర్వహించి తప్పనిసరిగా మాత్రలు అందించాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కార్మిక గృహాలు, అనాథ శరణాలయాలు, అలాగే పాఠశాలకు వెళ్లని పిల్లలను గుర్తించి ప్రతి అర్హత కలిగిన బాలబాలికకు అల్బెండజోల్ మాత్ర అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అల్బెండజోల్ మాత్రలను భోజనం చేసిన తర్వాత మాత్రమే ఇవ్వాలని, వయస్సుకు అనుగుణంగా నిర్దేశించిన మోతాదులోనే పంపిణీ చేయాలని, కార్యక్రమం సందర్భంగా అవసరమైన వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. ఎం. మనోహర్, జిల్లా విద్యాశాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖల అధికారులు, వైద్యాధికారులు, సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధాన్యం నిల్వల కష్టాలకు చెక్

### గూడూరులో 2.75 కోట్లతో మార్కెట్ గోదాం నిర్మాణానికి శ్రీకారం,

### 2500ల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో ఏర్పాటు కానున్న ఆధునిక గోదాం,

### గోదాం నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం



**బీబీనగర్ (జనంసాక్షి):** ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతుల కష్టాలకు ఇక చెక్ పడనుంది. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామ పరిధిలోని ప్రభుత్వ నిధులు 2.75 కోట్ల వ్యయంతో 2,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల నూతన మార్కెట్ గోదాం నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. గోదాం నిర్మితమై అందుబాటులోకి వస్తే భువనగిరి నియోజకవర్గ పరిసర ప్రాంతాల రైతులు తమ ధాన్యం, వ్యవసాయ ఉత్పత్తులను శాస్త్రీయంగా నిల్వ చేసుకోవడంతో పాటు మార్కెట్లో మంచి ధర వచ్చే వరకు వేచి ఉండే సౌలభ్యం లభించనుంది. భువనగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ ఆధ్వర్యంలో నూతన మార్కెట్ గోదాం పనులు జరగనున్నాయి. ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ రేఖా బాబురావుతో కలసి గోదాం నిర్మాణానికి పూజల నిర్వహించి పనులను ప్రారంభించారు.

**రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కుంభం,**

గోదాం శంకుస్థాపన చేసిన సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రైతులు ఎంతో శ్రమించి పండించిన ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను సురక్షితంగా నిల్వ చేసుకునేందుకు ఈ నూతన గోదాం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సరైన నిల్వ సదుపాయాలు లేక రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఆధునిక గోదాముల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గోదాం నిర్మాణం పూర్తయిన తర్వాత 2,500 మెట్రిక్ టన్నుల వరకు వ్యవసాయ ఉత్పత్తులను శాస్త్రీయ పద్ధతిలో నిల్వ ఉంచే అవకాశం కలుగుతుందని, దీని ద్వారా రైతులకు నాణ్యమైన నిల్వ సదుపాయం అందడంతో పాటు మార్కెట్‌లో అనుకూల ధర లభించే వరకు తమ పంటలను భద్రపరచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సాగునీరు, గోదాములు, మార్కెట్ యార్డుల అభివృద్ధి, రైతులకు అవసరమైన సదుపాయాల కల్పన వంటి అంశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ రేఖా బాబురావు , పిఎసిఎస్ ఛైర్మన్లు ఫోటోల శ్యామ్ గౌడ్, కొండల్ రెడ్డి , సర్పంచ్ బింగి అలివేల మంగ శ్రీనివాస్, తాసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, భువనగిరి మున్సిపల్ ఛైర్మన్ శ్రీవాణి రవికుమార్, కాంగ్రెస్ జిల్లా నాయకులు గోలి పింగళ్ రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాణెం కృష్ణ గౌడ్, ఎడ్ల సత్తిరెడ్డి, కాసులు ఆంజనేయులు గౌడ్, గోలి నరేందర్ రెడ్డి, సంధిగారి బసవయ్య, గూడూరు నిఖిల్ రెడ్డి, వనం శ్రీశైలం గౌడ్, వాసుదేవ రెడ్డి, మన్నే బాలరాజ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, పిఎసిఎస్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# సూర్యాపేటకు రైల్వే లైన్ సాధించే వరకు పోరాటం ఆగదు

సూర్యాపేట(జనంసాక్షి): సూర్యాపేట జిల్లాకు రైల్వే లైన్ విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే సరిదిద్దాలని సూర్యాపేట రైల్వే సాధన సమితి డిమాండ్ చేసింది.శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైల్వే సాధన సమితి కన్వీనర్ దేగల జనార్ధన్, కో కన్వీనర్ రాచరి ప్రతాప్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ రంగారెడ్డి, గౌరవ సలహాదారు లింగంపల్లి భద్రయ్య పాల్గొని మాట్లాడారు.ఒకప్పుడు ప్రతిపాదించిన హైదరాబాద్ సూర్యాపేట ఖమ్మం రైల్వే మార్గం, అలాగే సూర్యాపేట కర్నూలు రైల్వే లైన్ అమలైతే సూర్యాపేట దక్షిణ తెలంగాణలో కీలక రైల్వే జంక్షన్‌గా ఎదుగుతుందని ప్రజలు ఎంతో ఆశించారని అన్నారు.అనంతరం ఖమ్మం మార్గాన్ని మార్చి దాచేపల్లి వైపు మళ్లించడం ద్వారా సూర్యాపేట ప్రజల ఆశలను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు.సూర్యాపేట చారిత్రక, భౌగోళిక, వాణిజ్య పరంగా అత్యంత ప్రాధాన్యం కలిగిన పట్టణమని వారు పేర్కొన్నారు.ప్రతిరోజూ దాదాపు పది మండలాల ప్రజలు, విద్య, వైద్యం, వ్యాపారం, ఉద్యోగాలు, ప్రభుత్వ కార్యాలయాల అవసరాల కోసం సూర్యాపేటకు వస్తున్నారని తెలిపారు.సూర్యాపేట నుండి ఖమ్మం సుమారు 55 కిలోమీటర్లు, వరంగల్ కు 125 కిలోమీటర్లు, హైదరాబాద్, విజయవాడ నగరాలు దాదాపు సమాన దూరంలో ఉన్నాయని, ఇటువంటి వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన ప్రాంతానికి రైల్వే సౌకర్యం లేకపోవడం అభివృద్ధికి తీవ్ర ఆటంకమని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని దాదాపు అన్ని జిల్లాలకు రైల్వే అనుసంధానం ఉండగా, తెలంగాణలోని సూర్యాపేట జిల్లాకు ఇప్పటికీ ఒక్క రైల్వే లైన్ కూడా లేకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్దానికి పైగా గడిచినా జిల్లాకు రైల్వే సౌకర్యం కల్పించకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. రైల్వే లైన్ ఏర్పడితే విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వ్యాపారులు, కార్మికులు, సామాన్య ప్రయాణికులు భారీగా లబ్ది పొందుతారని తెలిపారు. వ్యాపారులకు సరుకుల రవాణా సులభమవుతుందని, హైదరాబాద్, విజయవాడ వంటి నగరాలకు తక్కువ ఖర్చుతో, వేగంగా ప్రయాణించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు.ప్రస్తుతం ప్రతిపాదించిన మార్గాన్ని ప్రభుత్వం పునర్ సమీక్షించి, మొదట ప్రకటించిన హైదరాబాద్ సూర్యాపేట ఖమ్మం రైల్వే లైన్‌ను యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్య పోరాట కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.






## విద్యాసంస్థల బంద్ విజయవంతం

సూర్యాపేట (జనంసాక్షి): వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో పిడిఎస్ యు, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ వర్మ, పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి పిడమర్తి భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని నియమించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలను వెంటనే అందించాలని పేర్కొన్నారు.మధ్యాహ్న భోజన పథకానికి తగిన నిధులు కేటాయించి, మహిళా సంఘాల ద్వారా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఇంటర్ కళాశాలల్లో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌లు, ఆధునిక భవనాలు, విద్యుత్, ఇంటర్నెట్, తాగునీరు, వంట షెడ్లు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని అన్నారు.మెస్, కాస్మోటిక్ ఛార్జీలను పెంచి పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు పులుసు శ్రవణ్, వంశీ,బన్నీ, అరుణ్, పవన్, సాయి, నగేష్ పులుసు శ్రవణ్, నారాయణ రెడ్డి, ఆకారపు సాయి,రాజు, ఖాజా, కన్ని, బహదూర్, నాని తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ విద్యకు దాతల చేయూత..

### ప్రభుత్వ పాఠశాలకు ఎల్ఈడీ టీవీ విరాళం

గుర్రంపోడు జూలై 10 (జనంసాక్షి) గుర్రంపోడు మండల పరిధిలోని పిట్లలగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ విద్యకు మరో అడుగు పడింది. విద్యార్థులకు దృశ్య మాధ్యమం ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో పాఠశాల ఉపాధ్యాయులు చేసిన విజ్ఞప్తికి గ్రామ దాతలు వెంటనే స్పందించి సుమారు రూ. 19 వేల విలువైన ఎల్ఈడీ టీవీని విరాళంగా అందజేశారు.గ్రామానికి చెందిన ఆరో వార్డు సభ్యులు పాసు శ్రీశైలం, ఆయన మిత్రుడు బండారు లచ్చ కోటి సంయుక్తంగా టీవీని పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాతలు ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు చూపుతున్న సహకారం అభినందనీయ మన్నారు. దాతలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు మరింత కృషి చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో పాఠశాల మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఎల్ఈడీ టీవీని విరాళంగా అందించిన దాతలకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు అక్కెనపల్లి నరసింహ, ఉపాధ్యాయులు కె. నాగలక్ష్మి, పి. శ్రీధర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి జగదీశ్, గ్రామ సర్పంచ్ సూదిని సునిత జగదీశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ మారపాక అంబేద్కర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

### పిడిఎస్ యు డివిజన్ అధ్యక్షులు, జి భార్గవ్

తుంగతుర్తి జులై 10 (జనం సాక్షి) విద్యారంగ సమస్యలు పరిష్కరించాలంటూ వామపక్ష విద్యార్థి సంఘా లు చేపట్టిన రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా తుంగతుర్తి మండలం లో పాఠశాలల బంద్ కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది, ఈ సందర్భంగా పిడిఎస్యు డివిజన్ అధ్యక్షులు జి భార్గవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 23 వేల ప్రభుత్వ పాఠశాలలు 4000 క్లస్టర్ ప్రభుత్వ పాఠశాలలుగా కుదింపు చేసే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించి ప్రవేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించే చట్టాలన్నీ తీసుకురావాలని అన్నారు, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ కి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను వెంటనే మానుకోవాలనీ, ప్రభుత్వ విద్యకు తగిన బడ్జెట్ కేటాయించి ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలనీ, అన్ని ఖాళీ ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలనీ కోరారు, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టి కఠిన నియంత్రణలు అమలు చేయాలనీ,పాఠ్యపుస్తకాలు, యూనిఫాంల బలవంతపు అమ్మకాలను నిలిపివేయాలనీ అన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన సదుపాయాలు కల్పించాలని కోరారు.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడే రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడం సిగ్గుచేటని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు యశ్వంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల ఎస్ఐగా గోపాల్ రెడ్డి..




నేరేడుచర్ల జూలై 09( జనంసాక్షి) నేరేడు చర్ల ఎస్ఐగా సిహెచ్ గోపాల్ రెడ్డి శు క్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఏ సైదిరెడ్డి సిసిఎస్ సూర్యాపేటకు బదిలీ కాగా కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా పని చేస్తున్న గోపాల్ రెడ్డి నేరేడుచర్ల కు బదిలీ కాగా నేడు పదవి బాధ్యతలు చేపట్టారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

యాదాద్రి, కరస్పాండెంట్ జూలై 10 (జనంసాక్షి) గ్రామ పంచాయతీల అభివృద్ధికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శుక్రవారంగ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమము జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అవగాహన కార్యక్రమానికి ఏడు మండలాలకు సంబంధించి భువనగిరి , బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ, రామన్నపేట, చౌటుప్పల్, నారాయణపూర్ మండలాలకు చెందిన సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు మరియు అధికారుల కోసం జిల్లా స్థాయి వర్క్ షాప్ నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జెడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్, డివిజనల్ స్థాయి పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, పిఆర్ మరియు ఆర్డబ్ల్యూఎస్ డిఈలు ఏఈలు సంబంధిత గ్రామాల సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామ పంచాయతీల స్వంత ఆదాయ వనరుల పెంపు 16వ ఆర్థిక సంఘం నిధుల సమర్థ వినియోగం (గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక) రూపకల్పన, వి బి జి రామ్ జి చట్టం 2025, జల్ సిరి (నీటి సంరక్షణ కార్యక్రమం) మరియు ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు 2026 వంటి అంశాలపై విస్తృతంగా వివరించారు.



## ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయాలి

### అడిషనల్ కలెక్టర్



తుర్కపల్లి ,జూలై 10 (జనంసాక్షి) ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అన్నారు . శుక్రవారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్మాణం జరుగుతున్న అభివృద్ధి పనులను , తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొమ్మాట అనురాధ బాబు, హౌసింగ్ డి ఈ శ్రీరాములు, ఏఈ నరేష్, ప్రధానోపాధ్యాయురాలు బాలమని,పంచాయతీ కార్యదర్శి ఇంజ నరేష్, వార్డు సభ్యులు, కారోబార్ దుడుక బాబు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనపై కలెక్టర్ మార్గదర్శనం

## గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కామారెడ్డి డివిసోన్ కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

**కామారెడ్డి ప్రతినిధి జూలై 10 (జనంసాక్షి)**
తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా జిల్లాలోని మూడు డివిజన్ కేంద్రాలలో సంబంధిత గ్రామ సర్పంచులు కార్యదర్శులకు ఈరోజు శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరిగింది కామారెడ్డి మున్సిపల్ కళాభారతి ఆధ్వర్యంలో కామారెడ్డి డివిజన్ సంబంధించినటువంటి సర్పంచులు మరియు పంచాయతీ శిక్షణ శిబిరానికి గౌరవ జిల్లా కలెక్టర్ గారు హాజరై సర్పంచ్లను కార్యదర్శిని ఉద్దేశించి కింది విధంగా ప్రసంగించినా రు సర్పంచ్‌లు మరియు పంచాయతీ కార్యదర్శులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను 2026-27,2027-28,2028-29 సంవత్స రాల కొరకు ప్రజలను , పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి అధికారుల భాగస్వామ్యముతో తయారు చేయాలి. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించడం, నిధుల పారదర్శక వినియోగం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై ఈ శిక్షణలో వివరణాత్మకంగా





అవగాహన కల్పించనున్నామని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీయే గ్రామీణాభివృద్ధికి మూలం. సర్పంచ్‌లు, కార్యదర్శులు సమన్వయం తో పనిచేసి, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉంది. శిక్షణలో చెప్పే అంశాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా అమలు చేయాలి" అని కలెక్టర్ సూచించారు. ఉపథకమును ఉపయోగించి పలు రకాల అభివృద్ధి పనులు చేపట్టాలి...16 వ ఆర్థిక సంఘం నిధులు వినియగం,మరియు ప్రణాళిక పారదర్శకంగా ఉండాలి అని తెలిపిన రు గ్రామపంచాయితీలు తమ స్వంత ఆదాయమును పెంచుకుని 16 వ ఆర్థిక సంఘము నుండి 10% పెర్ఫిర్మన్స్ గ్రాంటు పొందాలి. మొదటి విడత ఇందిరమ్మ యిండ్లు లో రాష్ట్రం మొదటి 10 స్థానంలో నిలిచిందని మారుతూ రెండవ విడత ఊఙ ఈఖీఇ జిల్లాగా మార్చుటకు సర్పంచులు సహకరించాలి. బడిబాట లో రాష్ట్రం 4 స్థానంలో ఉందని మొదటి స్థానంలో తీసుకురావడానికి జిల్లాలోని సమస్త సర్పంచులు కురిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో నవోదయ సంఖ్యను పెంచాలని కోరడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం, కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఏఅఙః. ఔజ గిరి. డిప్యూటీ కలెక్టర్ రవితేజ. డిపిఓ మురళి. డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి. శ్రీధర్ రెడ్డి. డి ఎల్ పి నీ శ్రీనివాస్. ఎంపీడీవో జిల్లా అధికారులు సర్పంచులు పంచాయతీ సెక్రెటరీపాల్గొన్నారు.

# మండలవిద్యాశాఖ అధికారిగా తంగెళ్ల సురేందర్ రెడ్డి



**రామన్నపేట, జూలై 10 (జనంసాక్షి):**
రామన్నపేట మండల నూతన విద్యాశాఖ అధికారిగా వెల్లంకి జిల్లా ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిలు తంగళ్ల సుఖేందర్ రెడ్డి శు క్రవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పని చేయాలని, విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ప్రతి జిల్లా ఉన్నత పాఠశాలలో 100% ఫలితాలు సాధించి జిల్లాలో రామన్నపేట మండలం అగ్రస్థానంలో నిలవాలని కోరారు. అలాగే ఉన్నత పాఠశాలల్లో ఎన్.ఎం.ఎం.ఎస్, ఐఐఐటి లలో విద్యార్థులకు ప్రవేశం వచ్చేలా కృషి చేయాలని, ఆ దిశగా తన వంతుగా అన్ని రకాలుగా సహాయసహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అందరూ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు ఎఫ్ ఎల్ ఎన్ ను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భమును పురస్కరించుకొని వివిధ సంఘాల నాయకులు, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యులు, జిహెచ్ఎం లు, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంఎస్ కె. శేఖర్, డి. స్వామి, శేషాచారి, పి ఆర్ టి యు మండల సెక్రటరీ రవం, జవీందర్ రెడ్డి, రాజు బాబు, విష్ణువర్ధన్ రెడ్డి, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

# మోటకొండూరులో విజయవంతమైన విద్యాసంస్థల బంద్

**మోటకొండూరు, జులై 10(జనం సాక్షి):-.**
విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపుమేరకు మోటకొండూరు మండలంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ గురువారం విజయవంతమైంది. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను మూసివేసి బంద్ నిర్వహించారు.

**ప్రభుత్వానికి విద్యార్థి సంఘాల డిమాండ్లు**
ఈ బంద్‌లో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ గాధగాని మణికంఠ, ఏఐవైఎఫ్ మండల కన్వీనర్ ఆలేటి సాయికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదించే ఆలోచనను ప్రభుత్వం తక్షణమే మానుకోవాలి. రాష్ట్రానికి పూర్తిస్థాయి విద్యాశాఖ




మంత్రిని కేటాయించాలి,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యారులకు రెండు జతల ఏకరీతి దుస్తులు (యూనిఫాం), పాఠ్యపుస్తకాలు అందించాలి. ప్రైవేటు, కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టి, ఫీజుల నియంత్రణకు కఠిన చట్టం తీసుకురావాలి, విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక (లెక్చరర్) పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు (స్కాలర్‌షిప్స్), ఫీజుల బకాయిలను వెంటనే విడుదల చేయాలి. విద్యా వ్యతిరేక జీవో నెంబర్ 7, 8, 9లను రద్దు చేయాలి,కాంగ్రెస్ పార్టీ విద్యారంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేస్తూ, విద్యార్థులకు ఐదు లక్షల విద్యా భరోసా కార్డులతో పాటు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందించాలి, రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలి,విద్యా హక్కు చట్టాన్ని కఠినంగా అమలు చేస్తూ, ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశం కల్పించాలి, విద్యాసంస్థల్లో

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకుల డిమాండ్

ర్యాగింగ్ మరియు మత్తు పదార్థాల (డ్రగ్స్) నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలి. జాతీయ విద్యా విధానం 2020 (ఎన్ఈపీ)ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలి, జూనియర్ (ఇంటర్) కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల నాయకుడు ఆడేపు నరేష్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు గాజుల నందు, బి. సాయి, వస్పరి శ్రీకాంత్, దూడల అరవింద్, లోకేష్, మార బోయిన భవాని, కొల్లూరు దీక్షిత, కొల్లూరు హర్షిని, గాజ రాజ అశ్విని, భేటి సహస్ర, గుర్రాల బన్నీ, కాటిక అరవింద్, గుర్రాల రాము, గుర్రాల ఈశ్వర్, గుర్రాల అఖిల్, ఆలకుంట్ల మనోజ్, కాటిక శివ, ఆడేపు సిద్దు, గంధమల్ల చంటి, గంధమల్ల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# లైన్మెన్ కు తప్పిన పెను ప్రమాదం..



**కనగల్లు , జూలై 10 (జనం సాక్షి)**
మండల కేంద్రంలో విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న లైన్మెన్ నాగార్జున వీధి నిర్వహణలో భాగంగా శు క్రవారం కనగల్ చౌరస్తా నుండి నల్లగొండ వైపు రోడ్డు వెడల్పు పనులలో భాగంగా విద్యుత్ స్తంభాలు మధ్యలో ఉండటం వాటిని తొలగించడానికి స్తంభం ఎక్కి పనులు చేస్తున్న క్రమంలో షాక్ తగిలి స్తంభం పైనుంచి కింద పడిపోగా సహా ఉద్యోగులు, స్థానికులు అప్రమత్తమై 108 సహాయంతో మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు సమాచారం.




## జల సంరక్షణకు ప్రతిజ్ఞ

**హాలియా, జూలై 10 జనంసాక్షి:**
హాలియా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జల సంచయ్ జన భాగిదారి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జల సంరక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది నీటి సంరక్షణకు అంకితభావంతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నీరు జీవనానికి ఆధారమని, ప్రతి ఒక్కరూ వర్షపు నీటిని సేకరించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, ప్రతి ఇల్లు, ప్రభుత్వ కార్యాలయం, వాణిజ్య సముదాయంలో వర్షపు నీటి సేకరణ విధానాలను అమలు చేయాలని కోరారు. నీటి కుళాయిలలో లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలని, అవసరమైనంత మాత్రమే నీటిని వినియోగిస్తూ నీటి పొదుపును ప్రతి కుటుంబం అలవాటు చేసుకోవాలని అన్నారు.



కొండమల్లేపల్లి గ్రామంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న ఇప్ప అంజమ్మ భర్త ఇప్ప శివ వయస్సు (33) పాత ఇనుప సామాన్ల వ్యాపారం ఈమె తన ఇంటికి ఎదురుగా ఉన్న కడారి అంజయ్య వెంచర్ గోడ ప్రక్కన పాత ఇనుప సామాన్లు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తుంది. అయితే ఆ గోడ అవతలి వైపున నివాసం ఉంటున్న కొండపల్లి శ్రీను అనే వ్యక్తి అక్కడ సామాన్లు పెట్టవద్దని ఆమెతో గొడవ పెట్టుకున్నాడు. శుక్రవారం ఉదయం ఐదున్నర గంటల ప్రాంతంలో కొండపల్లి శ్రీను అతని భార్య కొండపల్లి పుష్పలత అతని తల్లి కొండపల్లి ముత్యాలమ్మలు ఇప్ప అంజమ్మ ఇంటి మీదికి వచ్చి ఆమెతో గొడవపడి అక్కడ సామాన్లు తీసివేయమని నానా బూతులు తిట్టారు. దీంతో అంజమ్మ మనస్థాపనీ చెంది తన ఇంటిలో ఉన్న డీజిల్ ఒంటిపై పోసుకొని తనకు తానుగా నిప్పట్టించుకుంది. ఆమెను మెరుగైన చికిత్స కోసం దేవరకొండ సంజీవిని హాస్పిటల్ తరలించి చికిత్సను అందిస్తున్నారు. బాధితురాలు భర్త అయిన ఇప్ప శివ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు.

**కొండమల్లేపల్లి, జనంసాక్షి**

# అమరవీరుల త్యాగాలు వృధా కావు : జీఎంపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్

**పెన్ పహాడ్, జూలై 10 (జనంసాక్షి)**
30 ఏళ్ల గొర్రెల మేకల పెంపకం దారుల ఉద్యమ ప్రస్థానంలో అమర వీరులు చేసిన అసమాన త్యాగాలు మరవలేనివని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా కడివెండి గ్రామంలో ని తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్మారక స్థూపం వద్ద ప్రారంభమైన అమరవీరుల స్ఫూర్తి యాత్ర పెన్ పహాడ్ మండలం లింగాల గ్రామంలోనీ లోడంగి బాలస్వామి కుటుంబ సభ్యులను యాత్ర బృందం పరామర్శించింది. అనంతరం వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఏర్పడి 30 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నాటి నుంచి నేటి వరకు ఉద్యమంలో పనిచేస్తూ అమరులైన కుటుంబాలను కలిసి ఆ పోరాట యోధులు చేసిన అసమాన త్యాగాలను గుర్తు చేసుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా 40 కుటుంబాలను కలుస్తున్నామని అన్నారు. ఈ 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఉద్యమ నేపథ్యంలో అనేకమంది పోరాట యోధులు సంఘం కోసం, గొర్రెల, మేకల పెంపకం దారుల హక్కుల కోసం అనేక ఉద్యమాలు చేశారని అన్నారు. సంఘం 30 ఏళ్ల పోరాట ఫలితంగా 559,1016 వంటి జీవోలను సాధించిన చరిత్ర జిఎంపిఎస్ కు తగ్గిందన్నారు. చనిపోయిన గొర్రెల కాపరులకు ఇన్సూరెన్స్, వ్యాక్సిన్, గొర్రెల పంపిణీ, వంటి అనేక చట్టాలను సంగం పోరాడి సాధించింది అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న నేటికీ గొర్రెల కాపరులకు ఇచ్చిన



హామీలు అమలు చేయలేదన్నారు. గొర్రెల మేకల పెంపకం దారులు నిత్యం దొంగల బారిన బడి ప్రాణాలు కోల్పోతూ ఆర్థికంగా నష్టపోతున్నారని, కర్ణాటక తరహాలో గొర్రెల కాపర్ల రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన గొర్రెల పెంపకం దారులకు 7వేల రూపాయలు పించను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొర్రెల కాపర్ల సమస్యలు పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్, రాష్ట్ర నాయకులు చల్ల మల్లయ్య, జిల్లెల్ల పెంటయ్య, జి ఎం పి ఎస్ రాష్ట్ర నాయకులు మట్టి పెల్లి సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుంజ వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రణఫంగ కృష్ణ, గొర్రెల మేకల పెంపకం దార సంఘం గ్రామ అధ్యక్షులు లోడంగి రామస్వామి, జి ఎం పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాశం వెంకటనారాయణ, వార్డు సభ్యులు లోడంగి శ్రీరాములు, అబ్రు, జి ఎం పి ఎస్ నాయకులు లోడంగి సైదులు , మాజీ ఉపసర్పంచ్ రణపంగా సాలయ్య,లోడంగి బాలస్వామి కుటుంబ సభ్యులు పద్మ, కుమారుడు మధు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు అందించాల

### జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు

**హాలియా జనంసాక్షి జూలై 10**
విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు అన్నారు శుక్రవారం నాడు హాలియాలో. ఎస్సీ ఎస్టీ బీసీ బాలుర బాలికల కస్తూరిబా పాఠశాలను సందర్శించి పలు సూచనలు చేశారు. హాస్టల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని భోజనం మెస్సు వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## హన్యానాయక్ కి ఐకాన్ సోషల్ వర్క్ ఎక్సలెన్స్ అవార్డు

**జనంసాక్షి, మిర్యాలగూడ :**
పెయిత్ బంజారా ఆశ్రమ నిర్వాహకులు, సామాజికవేత్త ధీరావత్ హన్యానాయక్ కి ఐకాన్ సోషల్ వర్క్ ఎక్సలెన్స్ అవార్డు రావడం జరిగింది.విద్యా, ఆరోగ్యం రంగాలలో చేసిన సమాజ సేవకు గుర్తింపు గా జెడ్ స్క్వేర్ యూనివర్సల్ వారు బెంగుళూరు లో జరిగిన ఒక కార్యక్రమం లో ఈ అవార్డు ని ప్రదానం చెయ్యడం జరిగింది.



## జర్నలిస్టులకు అన్ని ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కోసం బస్ పాస్ లు ఇవ్వాలని శుక్రవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట డిపో మేనేజర్ వి.సునీతకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి జానయ్య, ముషం హరిప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.తెలంగాణలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చిన మాదిరిగానే జర్నలిస్టులందరికి అలాంటి విధానాన్ని అమలు చేయాలని కోరారు.1/3వ వంతు చార్జీలు అంటూ దాదాపు 50శాతం చార్జీలు వసూలు చేసే విధానాన్ని స్వస్తి పలకాలని కోరారు. జర్నలిస్టులకు అన్ని ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని, ఇతర రాష్ట్రాలకు వెళ్ళే తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో కూడా ఈ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు ఎస్ కె.చాంద్ పాషా, ప్రసాద్, మోహన్ రావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆ స్తావస్తాంగా హాలియా ప్రభుత్వ ఆసుపత్రి

### నల్గొండ జిల్లా సిపిఎం కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి



**హాలియా జనం సాక్షి జూలై 10**
హాలియా క్లస్టర్లో ఉన్న 30 పడకల హాస్పిటల్ (ఖఊఅ) 14 ఏళ్ళుగా పనులలో నిలిచిపోగా, అస్తవస్తంగా ఉందని అక్కడి పరిస్థితి అత్యంత నిరాశకరంగా ఉందని సిపిఎం నల్గొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి శుక్రవారం పేర్కొన్నారు. హాస్పిటల్ను సందర్శించిన ఆయన తక్షణమే సిబ్బంది నియామకం చేయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా ఆరోగ్య అధికారులను, ఆఓఊూకి డిమాండ్ చేశారు.2006లో నిర్మాణ శంకుస్థాపన చేసిన ఈ 30 పడకల హాస్పిటల్ను 2012లో ప్రారంభించినప్పటికీ 2023లో ఒకసారి పునఃప్రారంభం చేసినప్పటికీ ఇప్పటికీ డిప్లాయ్మెంట్, మరమ్మతులు పూర్తి కాలేదని వీరారెడ్డి అన్నారు. ఆసుపత్రి బయటి ప్రాంతం చెట్ల, దిగుశాస్త్రాలతో నిండిన విధంగా ఉంది. లోపల వాష్రూమ్స్లో నీటి సరఫరా లేకపోవడం, పడక గదులలో బెడ్లు పగిలిపోవడం, యాంత్రిక సరంజామా లేకపోవటం వంటి సమస్యలు తీవ్రమని ఆయన తెలిపారు.హాలియా పెద్దలు మధ్యతరగతి ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్లకు వెళ్లే ఆర్థిక సామర్థ్యం లేకుండా ఉన్నారు. అందువల్ల స్థానికంగా పనిచేసే ఖఊఅ ద్వారా వైద్యం పొందాలని ప్రజలు ఆశిస్తున్నా, పౌష్టిక సదుపాయాలు లేక ప్రజల ఆరోగ్య పరిరక్షణ ధ్యేమైన ప్రయోజనం పొందడం లేదు. స్థానిక డాక్టర్లు స్వంత నిధుల నుంచి చిన్నసార్లు పెట్టిన ప్రయత్నాలు ఉన్నప్పటికీ అవి సమస్యలకు తగిన పరిష్కారం కానివి అని లేఖనం పేర్కొంది.సిపిఎం నేత తుమ్మల వీరారెడ్డి హెచ్చరించారు ? జిల్లా ఆఓఊూ, సంబంధిత అధికారి బాధ్యత తీసుకుని తక్షణమే హాస్పిటల్లో లేనివరకు సిబ్బంది నియామకాలు, మూలసదుపాయాల పనులు పూర్తి చేయించాలి. లేకపోతే సిపిఎం పార్టీ ప్రత్యక్ష ఆందోళనలతో ముందుకు రావడానికి సిద్ధంగా ఉంటుందని ప్రకటించారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అవుతా సైదులు, మండల కమిటీ సభ్యులు కత్తి శ్రీనివాసరెడ్డి, రేపల్లి వెంకటేశం, కోరే రమేష్, వెంకన్న, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా సవరణను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### దంజిలాల్ తండా సర్పంచ్ రమావత్ రాము నాయక్

**కొండమల్లేపల్లి, జూలై 10 (జనంసాక్షి):**



ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం సర్ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల పరిధిలోని దంజీలాల్ తండా గ్రామ సర్పంచ్ రామావత్ రాము నాయక్ అన్నారు. శుక్రవారం గ్రామంలో కొనసాగుతున్న సర్ ప్రక్రియను అయన పరిశీలించారు. గ్రామంలోని పలువురి ఇంటికి వెళ్లి సర్పై పూర్తిగా అవగాహన కల్పించారు. అనంతరం ఎన్యూమరేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాము నాయక్ మాట్లాడుతూ సమగ్ర ఓటర్ సవరణపై ప్రజలు ఆందోళనలు చెందవద్దని నిజమైన ఓట్లను తొలగించే అవకాశం ఉండదు అని అన్నారు. గతంలో సర్ కార్యక్రమం 2002 సంవత్సరంలో జరుగగా ప్రస్తుతం మళ్లీ సవరణ జరుగుతుందన్నారు. ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దశరథ్, బిఎల్ఓ అనిత, వార్డు సభ్యులు కృష్ణా, రాజు, అనిత, లలిత, మాజీ వార్డు సభ్యుడు కృష్ణా, బావోజీ గణేష్, తాహుర్య, రాజ్య, రవి బావోజీ, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ మండలంలో విద్యాసంస్థల బంద్

**బీబీనగర్ (జనం సాక్షి):**
వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపులో భాగంగా బీబీనగర్ మండల వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లోకదాసు పవన్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నప్పటికీ ప్రభుత్వం వాటి పరిష్కారంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయడం, పెండింగ్లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టేందుకు ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. విద్యార్థులకు నష్టం కలిగిస్తున్న జి.ఓ. నెం. 7, 8, 9లను తక్షణమే రద్దు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రాష్ట్రవ్యాప్త బంద్‌కు విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజలు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు బండారు భగత్, వివేక్ ,పొట్ట సందీప్ యశ్వంత్,వినయ్,చక్రి తదితరులు పాల్గొన్నారు.





## అశ్వారావుపేట మున్సిపాలిటీలో విద్యాసంస్థలు బంద్

### సిపిఐ అశ్వారావుపేట మండల సమితి

**అశ్వారావుపేట జూలై 10,(జనంసాక్షి):**

అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న విద్యాశాఖ మంత్రి నియమించరా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అశ్వారావుపేటలో విద్యా సంస్థల బంద్ విజయవంతం అయ్యింది.అశ్వారావుపేట పట్టణ పరిధిలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వద్ద విద్యార్థి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా అశ్వారావుపేటలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలు బంద్ ప్రకటించి పూర్తి మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తనట్టు వ్యవహరించడం బాధాకరమైన విషయం అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా చేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రభుత్వ విద్యార్థులకు తల్లిదండ్రులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు రామకృష్ణ, సిపిఐ అశ్వారావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, ఏఐటియుసి నాయకులు అబ్బాస్, విద్యార్థి సంఘం నాయకులు ప్రసాద్, కృష్ణ, తరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## పోడు పేరుతో అడవుల విధ్వంసం చేస్తే కఠిన చర్యలు తప్పవు

**జిల్లా అటవీశాఖ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్**

**మద్దుకూరు అటవీ ప్లాంటేషన్‌ను పరిశీలించిన డీఎఫ్‌వో**



చంద్రుగొండ, జనం సాక్షి, జూలై 10:

చంద్రుగొండ మండల పరిధిలోని మద్దుకూరు శివారులో ఉన్న అటవీ ప్లాంటేషన్‌ను జిల్లా అటవీశాఖ అధికారి (డీఎఫ్‌వో) సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ శుక్రవారం ఆకస్మికంగా పరిశీలించారు. ప్లాంటేషన్‌లో నాటిన మొక్కల పెరుగుదలను పరిశీలించిన ఆయన, వాటి సంరక్షణకు సంబంధించి అటవీ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ అడవుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పోడు పేరుతో అడవులను ధ్వంసం చేయడం, అటవీ భూముల్లో అక్రమంగా చొరబడి చెట్లను నరికివేయడం, వన్యప్రాణులను వేటాడడం, ఉచ్చులు లేదా విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే ఫారెస్ట్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేరం తీవ్రతను బట్టి జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు కూడా విధిస్తామని స్పష్టం చేశారు.అటవీ ప్రాంతాల్లో అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు అధికారులు నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ అధికారి కే. తేజస్విని, డిప్యూటీ రేంజర్ కే. లక్ష్మీపతి, సెక్షన్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్లు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.



## ఏకగ్రీవంగా ఎన్నికైన పసుమర్తి రామభద్రం

**అశ్వారావుపేట జూలై 10,(జనంసాక్షి):**

దమ్మపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన పసుమర్తి రామభద్రం 2026 - 2028 వరకు అధ్యక్షులుగా నియమించారు.మండల సెక్రెటరీగా ఎన్నికైన మండవల్లి సురేష్ బాబు.

మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఆయన మాట్లాడుతూ మీ అందరి ప్రేమానురాగాలు,ఆశీస్సులు, సహకారంతో గతంలో సేవ చేసేన అవకాశం నాకు లభించింది. అదేవిధంగా అదే సేవ సంకల్పంతో మండల ఆర్య సంఘానికి మరింత మెరుగైన సేవలు అందించాలని మరోసారి అధ్యక్షునిగా పదవి గెలిపించినందుకు మీ అందరికీ నా కృతజ్ఞతలు అలాగే ఇక్కడికి వచ్చిన ప్రజలందరికీ నా నమస్కారములు.

## పీఎంజేజేబీవై పథకం కింద మృతుడి కుటుంబానికి రూ.2 లక్షల బీమా చెక్కుఅందజేచేత




**ఆళ్లపల్లి, జూలై 10 (జనంసాక్షి)**

విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో టేకులపల్లి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం శుక్రవారం ఆళ్లపల్లి మండలం బోడాయికుంట గ్రామంలో ఆర్థిక అవగాహన శిబిరాన్ని నిర్వహించింది.ఈ సందర్భంగా ఇటీవల బోడాయికుంట గ్రామానికి చెందిన కొమరం వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ( పి యం జే జే బి వై )పథకం కింద రూ.2 లక్షల బీమా చెక్కును ఎస్‌బీఐ కాచనపల్లి శాఖ మేనేజర్ వేణు మృతుని భార్య కొమరం సుగుణకు అందజేశారు బీమా పథకాల ప్రాముఖ్యతను వివరిస్తూ,ప్రతి అర్హత కుటుంబం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో చేరి వాటి ప్రయోజనాలను పొందాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలోటేకులపల్లి ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రతినిధులు ఏ, జగ్య,బొమ్మల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డుపై అక్రమ నిర్మాణాలు పట్టించుకోని అధికారులు

### ప్రజలు ఆందోళన

**కల్లూరు జూలై 10(జనంసాక్షి)**

కల్లూరుపట్టణంలోని పుల్లయ్య బంజర్ రోడ్ ప్రాంతంలో బీటీ రహదారిపై అక్రమంగా బిల్డింగ్ కు మెట్లు నిర్మాణం చేపడుతున్న మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవటం లేదని ఆ రోడ్ లోనే ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పుల్లయ్య బంజర రోడ్డు లో నిత్యం వాహనాలు రాకపోకలతో రద్దీగా ఉంటుంది. రోడ్డు వెడల్పే తక్కువగా ఉండటం నిత్య వాహనాలు రాకపోకల తో పాటు ఈ రోడ్డులో రైస్ మిల్లులు ఉండటం వల్ల భారీ వాహనాలు కూడా ప్రయాణిస్తూ ఉంటాయి . ఒక భారీ వాహనం వస్తే ఆ వాహనం వెళ్లేంతవరకు ట్రాఫిక్ నిలిచిపోతూ నిత్యం ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఇరుకైనరహదారిపై రోడ్డు కనుకొని మెట్ల నిర్మాణం చేపడితే రోడ్డు మరింత ఇరుకై వాహన రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది రాష్ట్ర ప్రధాన రహదారి నుండి ప్రారంభమైన రోడ్ లో బ్యాంకులు, కిరాణా షాపులు ఉండటంతో వాహన రాకపోకలకు నిత్యం అంతరాయం ఏర్పడుతుంది రోడ్డు కానుకొని బడ్డీ కొట్టు ఉండటం వల్ల మరింత ఇరుకుగా మారింది ఇప్పుడు ఒక ఇంటి యజమాని రోడ్డు ఆనుకొని మెట్ల నిర్మాణం చేపడుతుంటే మున్సిపాలిటీ అధికారులు చోద్యం చూస్తున్నారని ప్రజల ఆరోపిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణం వెంటనే నిలిపివేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## వ్యక్తిగత దూషణలే సీఎం ఎజెండా

### బచ్చు విజయ్ కుమార్



**ఖమ్మం కార్పొరేషన్, జూలై 10 (జనం సాక్షి)**

అభివృద్ధి, ప్రగతి అంశాలను వదిలేసి రోత మాటలు, బూతులు, వ్యక్తిగత దూషణలతో కేసీఆర్, కేటీఆర్, హరీశ్, పువ్వాడ అజయ్ కుమార్ లపై సీఎం రేవంత్‌రెడ్డి దిగజారుడు మాటలు మాట్లాడారని మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్ విమర్శించారు. సీఎం పర్యటనతో ఖమ్మం జిల్లాకు కొత్తగా ఒరిగిందేమీ లేదని అన్నారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో సీఎంగా కేసీఆర్ ఖమ్మం జిల్లాకు వచ్చిన ప్రతిసారీ వందల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు ప్రకటించేవారని, కానీ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనల్లో అభివృద్ధి కంటే రాజకీయ విమర్శలకే ప్రాధాన్యం ఇస్తూ ముఖ్యమంత్రి పదవికి రేవంత్ కళంకం తెస్తున్నారని మాజీ సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్ అన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ

**కొండమల్లేపల్లి, జులై 10 (జనంసాక్షి):**

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడం వారి ఆరోగ్య పరిరక్షణకు సమాజ శ్రేయస్సుకు అత్యంత ముఖ్యమని దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని నల్గొండ రోడ్డులో శ్రీ సాయి మానస ఫస్ట్ ఎయిడ్ సెంటర్, శ్రీ పద్మ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ ను కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్ ఇతర ప్రజాప్రతినిధులు ప్రముఖులతో కలిసి నూతన ప్రారంభోత్సవం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు వైద్యం ఎంతో కీలకమని వివక్ష లేకుండా అందరికీ సమానమైన నాణ్యమైన వైద్యం అందాలని రోగుల అవసరాలను వారి వ్యక్తిగత విలువలను గౌరవిస్తూ సున్నితమైన విధానంలో సేవలను అందించాలని నిర్వాహకులకు సూచించారు. డబ్బులే ప్రామాణికం కాకుండా మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందాలని తెలిపారు. రోగుల అవసరం మేరకు మాత్రమే మాత్రలు ఇవ్వాలన్నారు. అనంతరం మెడికల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీ సాయి మానస ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఆర్ఎంపి వైద్యుడు బొడ్డుపల్లి పద్మ ముత్యాలు కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్య అతిథులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పసునూరు యుగేందర్ రెడ్డి, ఉట్కూరి వేమన్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కాసర్ల వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ సర్పంచులు కుంభం శ్రీనివాస్ గౌడ్, బొడ యాదయ్య, మాడ్గుల యాదగిరి, మాజీ ఎంపిటిసి ఇస్లావత్ శంకర్ నాయక్, గుమ్మడవల్లి ఉపసర్పంచ్ బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, బొడ్డుపల్లి శంకర్, నూతనగంటి ఈశ్వర్, బొడ్డుపల్లి లాలయ్య, సిలువేరు శ్రీనివాస్, షేక్ ఫయాజ్, రాంబాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## అడ్వకేట్ భవాని కృష్ణ యాదవ్‌పై అక్రమ కేసులు ఖండించిన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్

**దమ్మపేట జూలై 10 (జనంసాక్షి):**
అడ్వకేట్ గోల్ల భవాని కృష్ణ యాదవ్‌పై దమ్మపేట పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులను ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఖమ్మం,హైదరాబాద్ నుంచి దమ్మపేటకు విచ్చేసిన ఆ సంఘం నాయకులు,బాధితుడికి మద్దతు ప్రకటించారు. పేద రైతుల భూ హక్కుల పరిరక్షణ కోసం భవాని కృష్ణ యాదవ్ చేస్తున్న న్యాయ పోరాటానికి తమ సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని వారు స్పష్టం చేశారు. రైతులకు న్యాయం చేకూరే వరకు వారికి అండగా ఉంటామని,భూ సమస్యల పరిష్కారం కోసం అవసరమైన ఉచిత న్యాయ సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో రైతులు చేపట్టే ప్రజాస్వామ్యబద్ధమైన నిరసన కార్యక్రమాలకు తాము పూర్తి సహకారం అందిస్తామని,అవసరమైతే ఈ అంశాన్ని హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు తీసుకెళ్లేందుకు సిద్ధమని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం నాయకులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దొడ్డా లక్ష్మీనారాయణ,మోరంపూడి శ్రీనివాసరావు, కొలికపోగు శ్రీనివాసరావు,ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కొల్లి సత్యనారాయణ,ఏడునూతల శ్రీనివాసరావు, జలసూత్రం శివరాం ప్రసాద్,జక్కంపూడి నాగేశ్వరరావు, ఉడతానేని శ్రీనివాసరావు,మారం సతీష్,దర్గా వాలి,అరుణ తదితరులతో పాటు దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## జులై 11న ఇల్లెందు లో జరిగే కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభను జయప్రదం చేయండి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

**గుండాల, జూలై 10(జనం సాక్షి);**
అరుణోదయ నాగన్న మరణం లేదని ఆయన ప్రజల మధ్య ఎప్పుడు పాట రూపంలో ఉంటాడని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుండాల మండల కార్యదర్శి కోరం సీతారాములు ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షులు గడ్డం లాలయ్య లు అన్నారు. గుండాల సెంటర్లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులు కామ్రేడ్ యాసారపు వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా రాజారం గ్రామంలో జన్మించిన కామ్రేడ్ పరకాల నాగన్న అరుణోదయ నాగన్న గా గోదావరి లోయ పరిహాక ప్రాంతమంతా విస్తరించి పేరుగాంచాడని ఆయన అన్నారు. పేద కుటుంబంలో పుట్టి పాలేరు జీవితం నుండి కానూరీ పాటలతో ముగ్ధుడైన కామ్రేడ్ నాగన్న పార్టీ పూర్తి కాలం కార్యకర్తగా ఎదిగి బడుగు బలహీన వర్గాల కోసం భూస్వాముల వ్యతిరేకంగా పోరాటం చేస్తూ అమరవీరుల పాటలని పాడుతూ ప్రజా సమస్యలపై నాటికలు చేస్తు, జానపద గేయాలు ఆలపిస్తూ ఒక ఉన్నత శిఖరానికి ఎదిగాడని ఆయన అన్నారు. కామ్రేడ్ నాగన్న కి చదువు రాకపోయినా పాటలు పాడి వినిపించినాక గుర్తు పెట్టుకొని చూడకుండా ఆడేవాడు సొంతంగా కూడా కొన్ని పాటలు రాసేవాడు అందుకే ఆయన ఏకసంతాగ్రహి అని ఆయన అన్నారు. ఎన్ని అవకాశాలు వచ్చినా ఎన్ని కలోబాలకు గురిచేసిన పార్టీకి ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడుతూ నిరాడంబర జీవితాన్ని గడిపిన వ్యక్తిగా ఆయన జీవితం గడిచిందని ఎందరికో ఆదర్శంగా నిలిచాడని వారు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కామ్రేడ్ అరుణోదయ నాగన్న అంటే తెలవని వారు లేరు. ఎంతోమంది అమరవీరుల పాటలను ఆలపించి వారి రూపాన్ని పాట రూపంలో కళ్ళ ముందు నిలబెట్టిన చరిత్ర కామ్రేడ్ నాగన్నది అని ఆయన కొనియాడారు. కామ్రేడ్ నాగన్న నాగన్న మరణించిన ఆయన పాడిన పాటలు ప్రజల రూపంలో చలణంలో నిత్యం ఉంటాయని ఆయన పోరాటాల వెలుగులో ఆయన ఆశయాల సాధనలో పోరాడాలని అప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని వారన్నారు. ఈనెల 11న ఇల్లెందులో జరిగే కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ ఈసం కృష్ణ శేఖర్ మోకాల సూర్యనారాయణ తాటి రమేష్ ప్రమోదు గడ్డం నగేష్ గడ్డం కృష్ణ గోగ్గల శ్రీను మెంతినీ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవదంపతులను ఆశీర్వదించిన తుమ్మల యుగంధర్

**ఖమ్మం, జూలై 10, (జనంసాక్షి ) :**


టీజీఎస్ ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఖమ్మం జిల్లా చైర్మన్ మెరుగు రవీంద్రనాథ్ కుమారుడి వివాహం ఇటీవల జరిగింది. అయితే వివాహ వేడుకకు హాజరుకాలేకపోయిన ప్రముఖ నాయకుడు, డైనమిక్ లీడర్ తుమ్మల యుగంధర్ శుక్రవారం ప్రత్యేకంగా ఖమ్మంలోని రవీంద్రనాథ్ స్వగృహానికి విచ్చేశారు. ఇంటికి వచ్చిన ఆయన నూతన వధూవరులను కలిసి ప్రత్యేకంగా అభినందించి, ఆశీర్వాదాలు అందజేశారు. తుమ్మల యుగంధర్ పర్యటన సందర్భంగా ఖమ్మం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, కార్పొరేటర్ రాపర్తి శరత్, కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు, ఉపేందర్ రెడ్డి, బేబీ, సీపీఐ నాయకుడు వీరన్న తదితరులు రవీంద్రనాథ్ నివాసానికి చేరుకుని నవదంపతులను దీవించారు. తమ నివాసానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన తుమ్మల యుగంధర్ తో పాటు ఇతర ముఖ్య నాయకులను మెరుగు రవీంద్రనాథ్ కుటుంబ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. బిజీ షెడ్యూల్‌లోనూ ప్రత్యేకంగా సమయం కేటాయించి తమ ఇంటికి వచ్చి పిల్లలను దీవించినందుకు తుమ్మల యుగంధర్ కు, అలాగే నాయకులందరికీ రవీంద్రనాథ్ కుటుంబం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపింది.

## గుత్తేదారు కక్కుర్తా? అధికారుల అలసత్వమా?

### సీతరామ లో 85 లక్షల కుంభకోణం!

### అధికార యంత్రాంగం మౌనం పై పలు అనుమానాలు?

**ములకలపల్లి జూలై 10, (జనంసాక్షి ) :**


సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ కెనాల్ సిసి రోడ్లకు, డ్రైనేజి కు ఉపయోగించే సిమెంట్, స్టీల్ దొంగతన విషయం మండలంలో హల్చల్ రేపుతుంది. వివరాల్లోకి వెళితే ఆర్క్యూడా ఇంజనీరింగ్ కన్స్ట్రక్షన్ కంపెనీ ఆధ్వర్యంలో కమలాపురం ప్యాకేజీ 6 పంప్ హౌస్ లో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి అధికారికంగా టెండర్ దక్కించుకుంది. వాటికి ఉపయోగించే 6500 బ్యాగుల సిమెంటు, 112 టన్నుల స్టీలు దొంగతనం జరిగినట్లు ములకలపల్లి పోలీస్ స్టేషన్ లో కంపెనీ తరఫున ఫిర్యాదు చేయడం జరిగింది. బహిరంగ మార్కెట్లో వాటి విలువ సుమారు 85 లక్షలు ఉండొచ్చని అంచనా. పోలీసు విచారణలో అవి రాజపేట, ములకలపల్లి ప్రాంతాల్లో సామాగ్రి ఉన్నట్టు కనుగొన్నట్లు కూడా వార్తలు బయటకు వచ్చాయి. కానీ ఇంతలోనే చాలా నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. స్టీల్, సిమెంట్ తీసుకోని పోయిన వ్యక్తులకు సదరు గుత్తేదారు కొంత డబ్బులు ఇవ్వాలని అందుకే వాళ్ళు అవి తీసుకోని పోయారని, వాటిని తిరిగి వెనక్కు పంపుతున్నామని చెప్పడం జరుగుతుంది. ఇంతకి ఇంత పెద్ద మొత్తం లో స్టీల్, సిమెంట్ ఎక్కడిడో ఎవరికీ అర్ధం కాని విషయం. అంటే ఉపయోగించాల్సిన స్టీల్, సిమెంట్ నూటికి పది శాతం మాత్రమే ఉపయోగించి మిగిలిన మొత్తాన్ని ఇక్కడికి తరలించినట్టు వార్తలు వస్తున్నాయి. దీనిలో అధికారుల పాత్ర వున్నది అనేది మరి కొందరి వాదన. ఏది ఏమైనా ప్రజా ధనాన్ని ఇలా దుర్వినియోగం చేస్తున్న వారిపై సుమోటో గా కేసు నమోదు చేయాలని పలువురు కోరుకుంటున్నారు.

## దమ్మపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా పసుమర్తి రామభద్రం ఎన్నిక

**దమ్మపేట జూలై 10 (జనంసాక్షి):**


దమ్మపేట మండల ఆర్యవైశ్య సంఘం ఎన్నికలను ఈరోజు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి రామభద్రం ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. మండల సెక్రెటరీగా మండవల్లి సురేష్ బాబు ను ఎన్నుకున్నారు. ఎన్నికల అనంతరం రామభద్రం మాట్లాడుతూ మీ అందరి ప్రేమానురాగాలు, ఆశీస్సులు,సహకారంతో అవకాశం నాకు లభించింది. అదేవిధంగా అదే సేవ సంకల్పంతో మండల ఆర్య సంఘానికి మరింత మెరుగైన సేవలు అందిస్తానని,తనపై నమ్మకం ఉంచి మరోసారి అధ్యక్షునిగా పదవినీ అప్పగించినందుకు,అదేవిధంగా గెలిపించినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాహిత్య సంస్థల సదస్సులో ఖమ్మం కు అవకాశం

**ఖమ్మం కార్పొరేషన్, జులై 10 (జనంసాక్షి)**


ఈ నెల 11,12 తేదీలలో విజయవాడ కె బి ఎన్ కళాశాల లో మూడవ ప్రపంచ తెలుగు రచయిత్రుల మహాసభ లు రెండు రోజుల పాటు కృష్ణా జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సభలలో ఖమ్మం వికాస వేదిక సాహిత్య సంస్థ కు అత్యంత ప్రాధాన్యత కల్పించడం విశేషం ఈ సభలకు కార్యనిర్వాహక కమిటీ లో వికాస వేదిక సాహిత్య సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ ను కార్యదర్శి గా, కవిసమ్మేళనం సభావేదిక కు కన్వీనర్ గా ఎన్నిక చేయగా సంస్థ జిల్లా కార్యదర్శి తిరునగరి శ్రీనివాస రావు, ఎన్. మధు శ్రీ, యడవల్లి శైలజ, చింతమళ్ళ సునీత, సంస్థ యువత విభాగం అధ్యక్షులు గుడిసె రాజశేఖర్ లు నిర్వహణ భాద్యతలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సభలు వర్ధమాన కవులకు, బాలకవులకు విజ్ఞానవంతంగా ఉంటూ, గొప్ప వారిని కలుసుకొని అనుభవాలను పంచుకునే అవకాశం అనుభూతి కలుగుతుంది.



## రైతు ఆశీర్వాద సభకు భారీగా తరలిన కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**కామేపల్లిజూలై 10 (జనంసాక్షి):**
సీఎం రేవంత్ రెడ్డిరైతు ఆశీర్వాద సభకు కామేపల్లి మండలం నుండి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు,టిపిసిసి నెంబర్ పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్,తోటకూరి శివయ్య ఆధ్వర్యంలో కామేపల్లి మండలం నుండి 73 బస్సులలో, కార్లలో,ఆటోలు ట్రాలీలలో దాదాపు 5,000 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర నియోజవర్గం లోని చింతకాని మండలం పరిసర గ్రామ పంచాయతీ యందు జగన్నాధపురం లో జరిగే సీఎం రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను తరలించడానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, చే15 రోజుల ముందు నుండి సన్నాహక సభలు,కాంగ్రెస్ పార్టీ హయాంలో రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రచారాలు నిర్వహించి సమావేశాలు పెట్టించడం జరిగిందని,అందుకే భారీ ఎత్తున శ్రేణుల కదలిక జరిగిందని, మరొకసారి కామేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీకి కంచు కోట అని రుజువైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో, ఏఈవోలు,ఏపిఎం వెలుగు అధికారులు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గబ్రు నాయక్,సర్పంచ్ ధరావత అనురాధ,మాజీ ఎంపీపీ సరిరాం నాయక్,ఓబీసీ సెల్ జిల్లా నాయకులు చల్ల మల్లయ్య, శీలం పుల్లయ్య,పాటిబండ్ల ప్రసాదు,మొగిలి శ్రీను, మేకపోతుల సాయన్న,వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్ లు, పార్టీ గ్రామ అధ్యక్షులు కార్యదర్శులు,డ్వాక్రా మహిళలు, మహిళా సంఘాల అధ్యక్షులు, గ్రామపంచాయతీ సిబ్బంది అధికారులు, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.






## మధిరలో విద్యాసంస్థలు బంద్ విజయవంతం

**మధిర జూలై 10 (జనంసాక్షి):**
రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మధిర పట్టణంలో ప్రభుత్వ హైస్కూల్లో జూనియర్ కళాశాలలు పాలిటెక్నిక్ కళాశాల విద్యాసంస్థల బంద్ ఏఐఎస్ఎఫ్ మధిర నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉగ్గం సురేష్ మాట్లాడుతూ: రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎట్టినట్టు వివరించడం బాధాకరమైన అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయండి డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ విద్య విద్యార్థులకు తల్లిదండ్రులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర డివిజన్ నాయకులు నాగ శేషు మధిర మండల నాయకులు పవన్ సాయి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య సూచనలు

**ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ తరుణ్**



**ఆళ్లపల్లి జూలై 10 (జనం సాక్షి)** మండల పరిధిలోని కేచ్చనపల్లి సబ్ సెంటర్ పరిధిలోని ఏ ఎన్ సి క్లినిక్ నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆళ్లపల్లి మండల ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ తరుణ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు గర్భాదరణ సమయంలో స్కానింగ్ యొక్క ప్రాముఖ్యత నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఐరన్ , పోలిక్ యాసిడ్( ఐఎఫ్ఏ)మాత్రలు క్రమం తప్పకుండా వేసుకోవాలని అన్నారు వర్షాకాలంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అనవసర ప్రయాణాలు చేయవద్దని సూచించారు గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవడం తగినంత నిద్ర పొందడం గురించి అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు ప్రతిరోజు వైద్యుల సూచనల మేరకు తేలికపాటి వ్యాయామాలు చేస్తే కొంత ఆరోగ్య సమస్యల నుండి బయటపడవచ్చునని గర్భిణీ స్త్రీలకు ఉద్దేశించి తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారులు,ఏ ఎన్ ఎంలు, ఆశా వర్కర్లు,గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.



## కమలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

**హాలియా జనంసాక్షి జూలై 10**
హాలియా పట్టణం, బిఆర్ఎస్ పార్టీ 1 వ వార్డ్ ఇంచార్జ్ మేలోజు శ్రీనివాస చారి గారి అత్తగారైనా ఆకారపు కమలమ్మ గారు కొద్ది రోజుల క్రితం మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కర్ణ నర్సి రెడ్డి, చెన్ను సుందర్ రెడ్డి, వడ్డే సతీష్ రెడ్డి, జాటావత్ రవి నాయక్, నల్గొండ సుధాకర్, దోరెపల్లి వెంకటేశ్వర్లు, అన్నేపాక శ్రీనివాస్,ఊర్లగొండ వెంకటయ్య, సురబి రాంబాబు,కారంపూడి సత్యనారాయణ రాజు, పిల్లి వెంకట్ యాదవ్, నడ్డి బాలరాజు యాదవ్, కూరాకుల రవి యాదవ్,పగడోజు సైదా చారి, ఊర అఖిల్, బండి బాను, నీరసనమెట్ల శంకర్, శంకరా చారి తదితరులు పాల్గొన్నారు..

## జెవివి సేవలు ప్రశంసనీయం

**జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతి**



**భువనగిరి, జూలై 10 (జనంసాక్షి):** శాస్త్రీయ దృక్పథం తో కూడిన సమాజ నిర్మాణం కోసం జన విజ్ఞాన వేదిక (జెవివి) చేస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి బి. బిక్షపతి అన్నారు. శుక్రవారం భువనగిరి డీఈఓ కార్యాలయంలో నిర్వహించిన జన విజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని "నేను ఆడపిల్లను... అందుకే నేను తప్పక చదవాలి" అనే వాల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మూఢనమ్మకాలను పారదోలడంతో పాటు శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంలో జన విజ్ఞాన వేదిక కీలక పాత్ర పోషిస్తోందన్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలన, ప్రకృతి అనుకూల జీవన విధానాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కే. అమరేందర్, జీసీడీఓ రాధ, సెక్టోరల్ అధికారులు నాగిరెడ్డి, అయ్యంగార్, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు కరుణాకర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## పరమార్శ

**హాలియా జూలై 10 జనంసాక్షి**
బిఆర్ఎస్ పట్టణసీనియర్ నాయకుడు కూరాకుల రవి యాదవ్ తండ్రి మాజీ ఎంపీపీ కూరాకుల అంతయును. శుక్రవారం నాడు నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్. పరమార్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కర్మి నర్సిరెడ్డి. చెన్ను సుందర్ రెడ్డి. హాలియా పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి జటావత్ రవి నాయక్ నల్గొండ సుధాకర్ దూరపల్లి వెంకటేశ్వర్లు మాజీ కౌన్సిలర్ అనేపాక శ్రీను ఊరగో నీడ వెంకటయ్య సురభి రాంబాబు కారంపూడి సత్యనారాయణ రాజు. సైదాచారి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రావెల్ రోడ్లను పునఃపరిశీలించాలని గ్రామ యువత డిమాండ్

**చంద్రుగొండ, జూలై 10 (జనంసాక్షి):**
చంద్రుగొండ మండలం అయ్యన్నపాలెం గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రావెల్ రోడ్ల పనులను శుక్రవారం గ్రామ యువకులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు రాయి రాజా, ఎస్.కె. నాగులు మీరా మాట్లాడుతూ రోడ్లపై వేసిన గ్రావెల్ పనుల్లో నాణ్యత కనిపించడం లేదని ఆరోపించారు. రోడ్డుపై వేసింది మొరమో, కంకరో, చిన్న రాళ్లో అర్థం కాని విధంగా ఉందని, ఒక్కో వీధికి రెండు, మూడు లోడ్లు మాత్రమే పోసి యంత్రంతో తోసినట్లుగా కనిపిస్తోందన్నారు. రోడ్లకు మరింత మొరం అవసరమని పేర్కొన్నారు. ఈ పనులకు అధికారులు ఏ విధంగా కొలతలు నమోదు చేసి ఆమోదం తెలిపారో పునఃపరిశీలించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజల సొమ్మును ప్రజల అభివృద్ధి కోసం ఖర్చు చేసే సమయంలో పనుల నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అధికారులు వెంటనే స్పందించి పనులను పునఃపరిశీలించకపోతే గ్రామస్తులతో కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన చేపడతామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో తంబాళ్ల మంగయ్య పాల్గొన్నారు.

## విద్యారంగంలోని సమస్యలు పరిష్కరించాలి

**○ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి**

**○వామపక్ష విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్**

**కోదాడ,( జనంసాక్షి):**
విద్యారంగ సమస్యల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఐక్య విద్యార్థి, యువజన సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త బంద్ పిలుపులో భాగంగా కోదాడ పట్టణంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు పులి రాఖి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నరేష్, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి చందర్రావు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కొండల్, పివైఎల్ జిల్లా కార్యదర్శి డి రవి, టిఆర్ఎస్వి పట్టణ నాయకులు సాయి× మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చి ఈరోజు విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను కుదించి నాలుగు వేల పాఠశాలలుగా ఏర్పాటు చేస్తానని స్వయన రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం అంటే పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వ పాఠశాల పట్ల ఎంత కుట్ర పన్నుతున్నారో అర్థం చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలో ఫీజుల పేరుతో వేలకు వేలు వసూలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యాహక్కు చట్టం ప్రకారం ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయకుండా నిర్లక్ష్యం వహించడం దేనికి నిదర్శనం అని వారు ప్రశ్నించారు. ఫీజు నియంత్రణ చట్టం అమలు చేసి విద్య వ్యాపారాన్ని అరికట్టాలని వారు కోరారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్లను వెంటనే విడుదలచేయాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న అన్ని రకాల పోస్టు భర్తీ చేయాలని, విద్యార్థులకు అందించాల్సిన పాఠ్యపుస్తకాలు, 2 జతల దుస్తులు వెంటనే అందించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, పివైఎల్, బిఆర్ఎస్వి సంఘాల నాయకులు ఉదయ్ కిరణ్, రామకృష్ణ సురేష్ నవీన్ సతీష్ సైదులు పరమేష్ పరశురాం మహేష్ కళ్యాణి సంధ్య అనురాధ రేణుక తదితరులు పాల్గొన్నారు.



## చంద్రుగొండలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**చంద్రుగొండ, జూలై 10 (జనం సాక్షి):**
రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు శుక్రవారం చంద్రుగొండలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఉదయ్ కిరాక్, నర్సింహారావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే చర్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేల సమూహ పాఠశాలలుగా కుదించే ప్రయత్నాన్ని విరమించుకోవాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తవుతున్నా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం, విద్యారంగ సమస్యలను పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.7 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రామ్ చరణ్, చరణ్ కుమార్, వాసు, సాయి, ధనుష్, దినేష్, విజయ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే 25, కిలోల అదనపు బియ్యం, రైస్ కుక్కర్, 5వ తరగతి పూర్తైతే సైకిల్

## ఇంటి పన్ను చెల్లించే బాధ్యత గ్రామపంచాయతీ ఇదే!

**పెన్‌పహాడ్, జూలై 10 (జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలను కాపాడాలనే సంకల్పంతో నాగులపహాడ్ గ్రామపంచాయతీ వినూత్న నిర్ణయం తీసుకుంది. గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పిల్లలను చేర్పించే కుటుంబాలకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను ప్రకటిస్తూ గ్రామ సర్పంచ్ నిరంజన్ రెడ్డి ముందు కొచ్చారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పిల్లలను చేర్పించే ప్రతి కుటుంబానికి ప్రభుత్వ రేషన్‌కు అదనంగా నెలకు 25 కిలోల బియ్యం, ఒక రైస్ కుక్కర్, విద్యార్థులకు అవసరమైన స్కూల్ బ్యాగ్‌లు, నోట్‌బుక్స్, ఇతర విద్యా సామగ్రి అందజేస్తామని తెలిపారు. అంతేకాకుండా, అదే పాఠశాలలో 5వ తరగతి పూర్తి చేసే ప్రతి విద్యార్థికి నూతన సైకిల్ బహుమతిగా అందిస్తామని ప్రకటించారు. ఇటీవల అడ్మిషన్లు తగ్గిపోవడంతో పాఠశాల మూసివేసే ప్రమాదం నెలకొన్న నేపథ్యంలో, ప్రభుత్వ బడిని కాపాడేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలోని ప్రతి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను ఈ విద్యాసంవత్సరంలో తప్పకుండా చేర్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ రాయి రమేష్, వార్డు సభ్యులు కొండ గోవర్ధన్, మామిడి జానమ్మ, కందుకూరి నరేష్, గోలి చిన లింగయ్య, మీసాల జ్యోతి, ఒగ్గు రేణుక, కందుకూరి బక్కమ్మతో పాటు గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొని ఈ వినూత్న కార్యక్రమానికి తమ మద్దతు ప్రకటించారు.




# శ్రీ అన్నపూర్ణ వంట బ్రాహ్మణుల సమూహము నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా మాదిరాజు జ్వాలేంద్ర కుమార్



**ఖమ్మం, (జనంసాక్షి) :** నగరంలోని మామిళ్ళగూడెం స్థానిక గాయత్రి భవనంలో గురువారం సాయంత్రం శ్రీ అన్నపూర్ణ వంట బ్రాహ్మణుల సమూహము సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం యొక్క నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షులుగా మాదిరాజు జ్వాలేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శిగా వెంపటి రవి, కోశాధికారిగా తుంగతుర్తి అనిల్, కార్యదర్శిగా రావులపాటి శారద ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు జ్వాలేంద్ర కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం నగరంలో ఉన్న వంట బ్రాహ్మణులందరినీ ఏకతాటిపైకి తెచ్చి, వారి సమైక్యతకు ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే పూర్తి స్థాయి కమిటీని ప్రకటిస్తామని, నగరంలోని వంట బ్రాహ్మణుల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను రూపకల్పన చేస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

## ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి తాళ్లపల్లి వినయ్



**ఆళ్లపల్లి జూలై 10( జనంసాక్షి)** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో విద్య సంస్థల బంద్ విజయవంతం. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి తాళ్లపల్లి వినయ్ మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్స్ విడుదల చేయాలనిభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన విద్యాసంస్థల బంద్ లో భాగంగా ఆళ్లపల్లి మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో బంద్ నిర్వహించడం జరిగింది తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేసి పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర చేసిందని ఆరోపించారు. తక్షణమేరాష్ట్రవ్యాప్తంగా 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు తగ్గిస్తామన్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేకపోతే పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలకు పిలుపునిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల కాకపోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్ లేకుండా యాజమాన్యాలు ఇబ్బందులకు గురిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు తక్షణమే పెండింగ్ లో ఉన్న 7000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు విద్య సంస్థల బంధుకు సహకరించిన ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు ఈ.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బని అరిఫ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మొబైల్ షాప్‌లో ప్రారంభించిన హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్



**హాలియా జనంసాక్షి జూలై 10** మొబైల్ కొనుగోలు సంచార సాది యాపు తప్పనిసరి హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత అన్నారు శుక్రవారం నాడు హాలియాలో వినాయక మొబైల్ కొత్త షాపు ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడుతూ ; కొనుగోలులో Sanchar Saathi యాప్ తప్పనిసరి అని ఎస్ఐ సూచించారు .ఈ సందర్భంగా ఎస్ఐ సాయి ప్రశాంత్ మాట్లాడుతూ, సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్లను కొనుగోలు చేసే ముందు కొనేవారు తప్పనిసరిగా సంచార్ సాథి Sanchar Saath యాప్ ద్వారా ఫోన్ వివరాలను (ఎంఇఐ/క్రాస్ చెక్) పరిశీలించాల్సిందిగా సూచించారు. యాప్ ద్వారా ఫోన్‌పై ఏమైనా పరియా కేసు లేదా చోరీ/పోనస్సు నమోదు ఉందని కనుగొంటే వెంటనే ఆ మొబైల్‌ను నిజీతీచ్చిపోలీస్ స్టేషన్‌కు అప్పగించవలెందన్నారు. అంతేగాక, దొంగిలించిన లేదా పోగొట్టుకున్న ఫోన్ల కొనుగోలు మరియు విక్రయాలను పూర్తి గా తప్పించుకోవాలనీ, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా వ్యాపారాన్ని నిర్వహించాలని షాప్ యజమానులకు హెచ్చరించారు. ప్రజల భద్రత మరియు నేరాలను తగ్గించడానికి స్థానిక పోలీసు శాఖ సహకారం అందిస్తున్నదని తెలిపారు.

# రైతు ఆశీర్వాద మహాసభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు, రైతులు

## జెండా ఊపి ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత





**మధిర, జూలై 10 (జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'రైతు ఆశీర్వాద మహాసభ'లో పాల్గొనేందుకు మధిర మున్సిపాలిటీ పరిధిలో రైతులు, కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున చింతకాని మండలంలో జగన్నాధపురానికి తరలివెళ్లారు. ఈ కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన బస్సులను మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ,రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడు తున్న పథకాలు,రైతు ఆశీర్వాద సభ ప్రాముఖ్యతను వివరించారు. రైతు లందరూ ఐక్యంగా ఉండి, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకా లను సద్వి నియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామినేని రామనాథం,సూర్యదేవర కోటేశ్వరరావు,రాధా కుమార్, సురేష్,గుర్రం మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి మహాప్రభో

## బీసీ హాస్టల్ విద్యార్థులను పట్టించుకోని వార్డెన్ వెంటనే సస్పెండ్ చేయాలి

## సిఐటియు మండల కన్వీనర్ శీను నాయక్ డిమాండ్ చేస్తూ అధికారులను కోరారు



**కామేపల్ల,జూలై 10 (జనం సాక్షి):** కామేపల్లి మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామపంచాయతీలో ఉన్న బీసీ హాస్టల్ విద్యార్థుల అసౌకర్యల హరిపోషను జిల్లా యంత్రాంగం పట్టించుకునే వారు లేరని బీసీ హాస్టల్ వార్డెన్ పై తగుచర్య లు తీసుకోవాలని ఉన్నంత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో విద్యార్థుల సమస్యలు ఎక్కడ ఏసిన గొంగడి అక్కడే ఉన్నదని ముక్తకండంతో విద్యార్థులు ఎవరికి చేపలేఖ నాన్న ఇబ్బందులకు గురి అవుతున్నారు ఈ విషయం తెలుసుకున్న మండల సిఐటియు వ్యవసాయ కార్మిక రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ముచ్చర్ల గ్రామంలో బీసీ హాస్టల్ సందర్శన చేయడం జరిగింది వారు అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బాధావత్ శ్రీను మాట్లాడుతూ బీసీ హాస్టల్లో మౌలిక వసతులు సక్రమంగా లేవు హాస్టల్ బిల్డింగ్ సక్రమంగా లేక వర్షం వస్తే విద్యార్థులు నాన అవస్థలుకి గురి అవ్వాల్సి వస్తుందని పడుతున్న బాధలను హాస్టల్ వార్డెన్ నీ లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇంకపై ఆవేదన వ్యక్తం చేశారు అట్లాగనే వర్షం వస్తే గ్రౌండ్ చెరువును తలపించే విధంగా ఉందని విద్యార్థులు పడుకునే గదులు అస్తవ్యస్తంగా మారి ఉన్నాయని ఇనుప మంచాలు కుప్పలు తిప్పలుగా గదులలో పాత ఇనుములక పడి ఉన్నాయని అన్నారు అదేవిధంగా సుమారు రెండు నెలలు కావస్తున్న విద్యార్థులకు ఎలాంటి సబ్బులు కొబ్బరి నూనెలు డ్రస్సులు పేస్ట్ బ్రష్ ఇవ్వలేదని అట్లాగనే విద్యార్థుల పుస్తకాలు బట్టలు వేసుకునే ట్రంకు బాక్స్ పాడైపోయి సిలుము బట్టి పనికిరాని స్థితిలో ఉన్న డబ్బాలను వాడిస్తున్నారని విద్యార్థులు పడుకునే రూములు పరిశుభ్రంగా లేవని ఆ విద్యార్థులపై శ్రద్ధ చూపాల్సిన బీసీ హాస్టల్ వార్డెన్ సరిగా పనిచేయడం లేకపోవడం వలన ఈ సమస్య ఎదుర్కోవాల్సి వస్తుందని విద్యార్థులను పట్టించుకునే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇకపై జిల్లా అధికారులు బీసీ హాస్టల్ వైపు కన్నెత్తి చూడకపోవడంతో విద్యార్థులు భయాందోళనకు గురి అవుతున్నార విద్యార్థుల సమస్యలు పట్టించుకోకపోతే సిఐటియు ఆధ్వర్యంలో దసలవారీగా సమ్మె నిర్వహిస్తామని డిమాండ్ చేశారు జిల్లా కలెక్టర్ బీసీ హాస్టల్ సమస్యలపై విద్యార్థుల పై శ్రద్ధ చూపి హాస్టల్ వార్డెన్ పై తగు చర్య తీసుకుని న్యాయం చేస్తారా వేచి చూడాల్సిందే?? ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బాదావత్ శ్రీను రైతు సంఘం మండల అధ్యక్షులు రాయల సత్యనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆమంచి అంజయ్య నాయకులు మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## ○ప్రైవేట్ ఫీజుల దోపిడీని అరికట్టాలి: ఎస్ఎఫ్ఐ ○రామన్నపేటలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**రామన్నపేట, జూలై 10 (జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బంద్ రామన్నపేట మండలంలో విజయవంతమైంది. మండలంలోని పలు గ్రామాల్లో విద్యార్థులు స్వచ్ఛందంగా తరగతులను బహిష్కరించి బంద్‌కు మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తగిన ఉపాధ్యాయుల నియామకం, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, డిజిటల్ బోధన వంటి అన్ని మౌలిక సదుపాయాలను ప్రభుత్వం తక్షణమే కల్పించాలని డిమాండ్ చేశారు. మరోవైపు ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ



తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను ప్రభుత్వం విరమించుకొని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన, ఉచిత, సమాన విద్య అందేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతాయని తెలిపారు. మండలంలో ఎస్ఎఫ్ఐ బందుకు డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యురాలు పెద్ది అక్షిత, మండల నాయకులు పిట్టల నవీన్, తుర్కపల్లి లోకేష్, బూడిద ఆదిత్య, అప్పం అభిరుప్, నవదీప్, భూక్య సంతోష్,లోకేష్ శివమణి, నాగటి, చందు, నరేష్, జస్వంత్, సంజయ్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు సముచిత ప్రాధాన్యం కల్పించాలి బర్రె జహంగీర్

## PACS చైర్మన్, నామినేటెడ్ పదవుల్లో దళితులు, గిరిజనులు, మైనారిటీలకు తగిన వాటా ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు విజ్ఞప్తి






**భువనగిరి, జూలై 10 (జనంసాక్షి)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడేందుకు దశాబ్దాలుగా అండగా నిలిచిన దళిత, గిరిజన, మైనారిటీ సామాజిక వర్గాలకు పార్టీలోనూ, ప్రభుత్వ పదవుల్లోనూ సముచిత ప్రాధాన్యం కల్పించాలని భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల యాదాద్రి?భువనగిరి జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రకటించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (ఖంఅూ) చైర్మన్ పదవుల్లో ఒక్క దళితుడికి కూడా అవకాశం కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. అలాగే యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలిలో స్థానిక దళితులకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం సామాజిక న్యాయానికి విరుద్ధమని పేర్కొన్నారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి దళిత సామాజిక వర్గం వెన్నెముకగా నిలిచినా, అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి తగిన గుర్తింపు, అవకాశాలు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీల నియామకాలలోనూ దళితులకు తగిన ప్రాధాన్యం లభించలేదని, ఇప్పుడు ఖంఅూ చైర్మన్ పదవుల్లోనూ అదే పరిస్థితి కొనసాగడం దళిత వర్గాల్లో అసంతృప్తికి దారితీస్తోందన్నారు. ప్రభుత్వ నామినేటెడ్ పదవులు, పార్టీ పదవుల్లో దళితులు, గిరిజనులు, మైనారిటీలకు వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పరంగా రిజర్వేషన్లు సాధ్యం కాకపోతే, కనీసం పార్టీ పరంగానైనా స్పష్టమైన విధానాన్ని అమలు చేసి సామాజిక న్యాయాన్ని ఆచరణలో చూపాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కోరారు. దళితులకు తగిన ప్రాధాన్యం కల్పించడంలో నిర్లక్ష్యం కొనసాగితే పార్టీకి దీర్ఘకాలికంగా రాజకీయ నష్టం వాటిల్లే అవకాశముందని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందనే నమ్మకాన్ని నిలబెట్టాలంటే పదవుల పంపకాల్లో కూడా దళితులకు సముచిత భాగస్వామ్యం కల్పించాలని బర్రె జహంగీర్ విజ్ఞప్తి చేశారు.

# కార్మిక చట్టాలపై అవగాహన వర్క్షాప్




మేళ్లచెరువు జనంసాక్షి : స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీనగర్ కాలనీ ఆడిటోరియంలో గనుల భద్రతా మహా నిర్దేశాలయం ఆధ్వర్యంలో నూతన కార్మిక చట్టాలపై ఒకరోజు వర్క్షాప్ ఘనంగా నిర్వహించారు. గనుల భద్రతా సంచాలకులు డా. ఐ. సత్యనారాయణ, ఉప సంచాలకులు టి. హరిప్రసాద్, మై హోమ్ ఇండస్ట్రీస్ యూనిట్ హెడ్ ఎన్. శ్రీనివాసరావు, గనుల మహా నిర్వాహకులు కె. శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనం తరం అందరితో భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన నాలుగు కార్మిక నియమావళుల ఆవశ్యకత, పరిశ్రమలు, గనుల విభాగంలో వాటి అమలు తీరును చిత్ర ప్రదర్శన ద్వారా వివరించారు. వివిధ కంపెనీలకు చెందిన గనుల అధిపతులు, గనుల మేస్త్రీలు, పై పర్యవేక్షకులు, ప్రతినిధులు సుమారు వంద మంది ఈ వర్క్షాప్‌లో పాల్గొన్నారు.



## నామాపురం మాజీ ఎంపీటీసీ ఊరిపక్క నగేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**మర్రిగూడ, జూలై10 (జనంసాక్షి)** నామాపురం గ్రామ మాజీ ఎంపీటీసీ ఊరిపక్క నగేష్ కు జన్మదిన సందర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి ఊరిపక్క నగేష్ విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు. భగవంతుని ఆశీస్సులతో సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, దీర్ఘాయుష్షుతో ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనది కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి

**రామన్నపేట, జూలై 10 (జనంసాక్షి):** ప్రజాస్వామ్యంలో ధనిక, పేద, స్త్రీ, పురుష భేదం లేకుండా ప్రతి ఒక్కరి ఓటుకు సమానమైన విలువ ఉంటుందని, ఏ ఒక్కరి ఓటు కూడా మిస్ కాకుండా చూసే బాధ్యత మన అందరిపై ఉందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామన్నపేట మండలంలో జరుగుతున్న సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)ప్రక్రియపై నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అర్హుడి ఓటును కాపాడే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. మండలంలోని ప్రతి కుటుం బం తమ పేర్లు ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించు కోవాలన్నారు. పేర్లు తొలగి పోయినా, కొత్తగా చేర్పించు కోవాల్సిన వారు ఉన్నా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు సర్ పై అవగాహన కల్పించాలని, ఎవరికైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించాలని సూచిం చారు. అధికారులు నిష్పక్షపాతంగా, పారదర్శకం గా సర్ ప్రక్రియను పూర్తి చేయాలని గంగుల వెంకట్ రాజిరెడ్డి అధికారులను కోరారు.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే



**సూర్యాపేట (జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ రాష్ట పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులున్న ఉద్యోగులకు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి ఒకటవ తారీఖునే జీతాలు చెల్లిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే అర్హులందరికీ రేషన్ కార్డులు, రైతు భరోసా, వరి ధాన్యానికి బోనస్, ఇండ్లు కట్టుకోలేని పేదల కలలను సాకారం చేస్తూ ఇందిరమ్మ పథకం ద్వారా రూ.5 లక్షలను ఇంటి నిర్మాణానికి అందిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందన్నారు. కేటీఆర్, హరీష్ రావులు అధికారం కోసం పోటీ పడుతున్నారని అన్నారు. మూడు నెలల గడువు ఇవ్వండి కాళేశ్వరం నుంచి నీటిని విడుదల చేసేలా తాము పని చేస్తామంటున్న వారు అధికారంలో ఉన్న తొమ్మిదేళ్లు ఏం చేశారో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో రాష్ట్రంలో నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి పెద్ద ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు సాగు, తాగు నీటికి ఇబ్బందులు లేకుండా చేసిందని గుర్తు చేశారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే ఇక్కడి ప్రజల కోసం నీరు అందించారన్న విషయాన్ని గుర్తించాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను తమ ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ అప్పులు తీరుస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నేరెళ్ల మధు గౌడ్, జ్యోతి కరుణాకర్, పిల్లల రమేష్ నాయుడు, మాజీ కౌన్సిలర్ వల్దాస్ దేవేందర్, తండు శ్రీనివాస్ గౌడ్, ధర్మా నాయక్,యాట ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మ దహనం

**చిలుకూరు,జూలై 10(జనంసాక్షి):** మండల కేంద్రములో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సంధర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై, అధికారులపై చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ అధికారం కోల్పోయిన అసంతృప్తిలో ఉనికి కోసం ఆయన ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రకృతి సహకరించక వర్షాలు పడకపోతే దాన్ని ప్రభుత్వానికి ఆపాదించి రైతులపై మొసలి కన్నీరు కార్చడం విడ్డూరం అని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ చేస్తూ, రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపించుకుంటుందన్నారు. గత ప్రభుత్వంలో లాగా ఇష్టారాజ్యంగా అక్రమాలు చేస్తే పోలీసులు చూస్తూ ఊరుకోరని, చట్టపరంగా తీసుకునే చర్యలను కక్షసాధింపు అనడం తప్పుచేసిన వారిని వెనకేసుకురావడమని అన్నారు. కోదాడలో గంజాయి సంస్కృతిని పెంచి పోషించింది గత పాలకుల పాపమే అని ఈ రోజు ఆ మహమ్మారిని కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణచివేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇప్పటికైనా ఇలాంటి అసత్య ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల పార్టీ అధ్యక్షులు కీత వెంకన్న, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, మండల ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.